ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

నమస్తే తెలంగాణ యంత్రాంగం, నవంబర్ 26 : జిల్లా వ్యాప్తంగా భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, అంబేద్కర్, దళిత తదితర సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. ప్రపంచంలో భారత రాజ్యాంగం ఎంతో గొప్పదని అన్నారు. ప్రజలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ విషయాల్లో సమానత్వం కల్పించిందన్నారు. భారత రాజ్యాంగ విశిష్టతను వివరించారు.

కామారెడ్డిలో అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

బాన్సువాడ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న బాన్సువాడ మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి భార్గవి, సబ్ కలెక్టర్ కిరణ్మయి

బోర్లంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అంబేద్కర్ సంఘం నాయకులు

బాన్సువాడ పట్టణంలో..

ఎల్లారెడ్డిలో దళిత సంఘాల నాయకులు

నస్రుల్లాబాద్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు..

మద్నూర్‌లో..

పిట్లంలో..

లింగంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు.

తాడ్వాయిలో..

పాల్వంచ మండల పరిషత్ కార్యాలయం ఏర్పాటుకు ఉత్తర్వులు

మాచారెడ్డి, నవంబర్ 26 : నూతనంగా ఏర్పడిన పాల్వంచ మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 12 గ్రామపంచాయతీలతో కలిపి బీఆర్ఎస్ హయాంలో పాల్వంచ మండలంగా ఏర్పాటు చేస్తూ రెవెన్యూ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. దాదాపు 18 నెలల తర్వాత మండల పరిషత్ కార్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

జుక్కల్ నియోజకవర్గంలోని డోంగ్లి, మహ్మద్‌నగర్..

మద్నూర్, నవంబర్ 26 : జుక్కల్ నియోజకవర్గంలోని డోంగ్లి, మహ్మద్‌నగర్ మండలాల్లో మండల పరిషత్ ఏర్పాటుకు ఉత్తర్వులు వెలువడ్డాయి. 13 గ్రామ పంచాయతీలతో ఏర్పడుతూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మద్నూర్ మండలం నుంచి డోంగ్లి, నిజాంసాగర్ మండలం నుంచి మహ్మద్‌నగర్ ప్రత్యేక మండలాలుగా ఏర్పడ్డాయి.

గేదెల షెడ్డును సద్వినియోగం చేసుకోవాలి

కోనాపూర్‌లో పశువుల కొట్టాల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మండల ప్రత్యేకాధికారి, డీఈవో రాజు

బాన్సువాడ రూరల్/రాజంపేట్/నాగిరెడ్డిపేట, నవంబర్ 26 : పాడి రైతుల కోసం ఉపాధిహామీ పథకంలో గేదెల షెడ్లను ప్రభుత్వం మంజూరు చేస్తున్నదని, రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని బాన్సువాడ మండల ప్రత్యేకాధికారి, జిల్లా విద్యాధికారి రాజు అన్నారు. కోనాపూర్‌లో ఎంపీడీవో బషీరుద్దీన్‌తో కలిసి గేదెల షెడ్డు నిర్మాణానికి మంగళవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీవో సత్యనారాయణరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి నవీన్, ఏపీవో గంగాధర్, టీఏలు గోపాల్ తదితరులు ఉన్నారు. రాజంపేటలో పశువులపాక నిర్మాణ పనులను ప్రత్యేకాధికారిణి అపర్ణ ప్రారంభించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో హార్టికల్చర్, పాంపాండ్, భూమి అభివృద్ధి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రఘురాం, ఏపీఎం సాయిలు, సీసీ బాగయ్య, ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ అశోక్ కుమార్ పాల్గొన్నారు. నాగిరెడ్డిపేట మండలంలోని మాల్తుమ్మెద, అక్కంపల్లి, జప్తిజాన్కంపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో భాగంగా పశువుల పాకల నిర్మాణానికి భూమిపూజ కొలతలు వేసినట్లు ఏపీవో సాయిలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్, ఏపీ ఎం జగదీష్, టీఏలు, ఆయా గ్రామాల ఎఫ్ఏలు పాల్గొన్నారు.

వేములవాడకు ప్రత్యేక బస్సు

బాన్సువాడ టౌన్, నవంబర్ 26 : కార్తీక మాసం చివరి వారం సందర్భంగా రాజరాజేశ్వర స్వామి దర్శనార్థం బాన్సువాడ నుంచి వేములవాడకు ప్రత్యేక బస్సు నడుపుతున్నట్లు బాన్సువాడ ఆర్టీసీ డిపో మేనేజర్ సరితాదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 6.30 గంటలకు బాన్సువాడ నుంచి ఎక్స్‌ప్రెస్ బస్సు బయల్దేరుతుందని, మధ్యాహ్నం 2.15 గంటలకు వేములవాడ నుంచి బాన్సువాడకు బస్సు తిరిగి బయల్దేరుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు, ప్రయాణికులు ఉపయోగించుకోవాలని సూచించారు.

కామారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా శ్రీహరి రాజు

కామారెడ్డి, నవంబర్ 26 : కామారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా శ్రీహరి రాజు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సుజాత బదిలీపై వెళ్లారు. శ్రీహరి రాజు బాన్సువాడ, ఎల్లారెడ్డి మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్‌గా ఉండగా కామారెడ్డికి మున్సిపల్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించారు.

నేడు బాన్సువాడకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాక

బాన్సువాడ, నవంబర్ 26 : బాన్సువాడకు మాజీ ఐఏఎస్, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్ బుధవారం విచ్చేస్తున్నట్లు మున్సిపల్ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ నేత షేక్ జుబేర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపుమేరకు నిర్వహించే దీక్షా దివస్ కార్యక్రమంపై దిశానిర్దేశం చేయనున్నారు. దీని కోసమే బాన్సువాడలోని వైస్ చైర్మన్ నివాసంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

పగిలిన పైప్‌లైన్‌కు మరమ్మతు

మరమ్మతు పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

బాన్సువాడ టౌన్, నవంబర్ 26 : పట్టణంలో పలు వార్డులకు తాగునీటి సరఫరా చేసే పైప్‌లైన్ పగిలిపోయింది. దీంతో మున్సిపల్ చైర్మన్ గంగాధర్ పైప్‌లైన్ మరమ్మతు పనులను మంగళవారం దగ్గరుండి చేయించారు.

స్వయం పరిపాలన దినోత్సవం

మాచారెడ్డి, నవంబర్ 26 : మాచారెడ్డి జడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటాచారి అభినందనలు తెలిపారు.

ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులతో టీచర్లు

వసతి గృహాలు తనిఖీ ..

నాగిరెడ్డిపేట, నవంబర్ 26 : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ, ఆదర్శ పాఠశాల వసతి గృహాలను మండల ప్రత్యేక అధికారిణి రత్నం మంగళవారం సంద ర్శించారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థినులతో మాట్లాడారు. మూత్రశాలలు, మురుగుదొడ్లను చూశారు. స్టాక్‌రూంను తనిఖీ చేశారు. వంట గదులు, విద్యార్థులకు సిద్ధం చేసిన మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. రుచికరమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలన్నారు. ఆమెవెంట తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ప్రభాకర్, ఆర్ఐ మహ్మద్, సీనియర్ అసిస్టెంట్ సాయిలు, గోపాల్ పేట పంచాయతీ ఈవో కిష్టయ్య తదితరులు ఉన్నారు.

బిచ్కుంద: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. జుక్కల్‌లోని బీసీ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఆహార పదార్థాల నాణ్యత, వాటి గడువు తేదీ, స్టాక్ రిజిష్టర్‌ను పరిశీలించారు.

నిజాంసాగర్: నిజాంసాగర్‌లోని ఆదర్శ పాఠశాలను ఆర్జేడీ సత్యనారాయణరెడ్డి సందర్శించారు. పాఠశాలలో వివిధ రికార్డులు, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఆయనవెంట ఆదర్శ పాఠశాలల డిప్యూటీ డైరెక్టర్ దుర్గా ప్రసాద్, నిజాంసాగర్, మహ్మద్‌నగర్ ఎంఈవోలు తిరుపతిరెడ్డి, అమర్‌సింగ్, పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్య తదితరులున్నారు.

పెద్ద కొడప్‌గల్ : మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని తహసీల్దార్ దశరథ్ తనిఖీ చేశారు. వసతి గృహాల్లో రికార్డులను పరిశీలించి సమస్యలను అడిగి తెలుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని వార్డెన్ రాజేందర్‌కు సూచించారు.

పిట్లంలోని ఎస్సీ బాలుర, బీసీ బాలికల వసతి గృహాలను తహసీల్దార్ వేణుగోపాల్ తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.

రామారెడ్డి : మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా, ఉప్పల్‌వాయిలో ఉన్న ఎస్సీ హాస్టల్‌ను మండల స్పెషల్ ఆఫీసర్ కె.సంజయ్‌కుమార్, ఏంఈవో ఆనంద్‌రావు ఆకస్మికంగా

నాగిరెడ్డిపేట కస్తూర్బాలో స్టాక్‌రూం తనిఖీ చేస్తున మండల ప్రత్యేక అధికారిణి రత్నం, అధికారులు

తనిఖీ చేశారు. హాస్టళ్లలో వంట గదులను పరిశీలించారు. వారి వెంట ఎంపీడీవో తిరుపతిరెడ్డి ఉన్నారు.

లింగంపేట : పాఠశాల అవరణలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని డీఆర్‌డీవో సురేందర్ సూచించారు. ఆయన మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల, ఎంపీడీవో మైనార్టీ గురుకుల పాఠశాల, ఎంపీవో మల్లారీ బీసీ బాలుర వసతి గృహం సందర్శించారు.అధికారులు మధ్యాహ్నం భోజనం పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

ఎల్లారెడ్డి రూరల్ : ఎల్లారెడ్డి మోడల్ కళాశాల బాలికల వసతి గృహాన్ని తహసీల్దార్ మహేందర్ పరిశీలించారు. వసతిగృహ రికార్డులు, కిచెన్ పరిశీలించారు. విద్యార్థుల కోసం వండిన అన్నం, కూరగాయలు, వసతిగృహంలో బాలికల కోసం ఉంచిన మందులు, బాలికల డార్మెటరీ గదులను ఆయన పరిశీలించారు. విద్యార్థులు తమ విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా తమ దృష్టినంతా చదువుపై కేంద్రీకరించాలని ఆర్జేడీ సత్యనా రాయణరెడ్డి సూచించారు. ఎల్లారెడ్డి మోడల్ స్కూల్‌ను ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని అనంతరం రికార్డులను పరిశీలిం

నిజాంసాగర్ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్జేడీ సత్యనారాయణరెడ్డి

లింగంపేట కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తున్న డీఆర్‌డీవో సురేందర్

బోర్లాం గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు వండిపెట్టిన భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో బషీరుద్దీన్

ఎల్లారెడ్డి మోడల్ కళాశాల బాలికల వసతిగృహంలో విద్యార్థినులతో మాట్లాడుతున్న తహసీల్దార్ మహేందర్

చారు. వసతి గృహాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనతో పాటు డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్, ఏఎమ్‌వో రవి కుమార్, స్కూల్ ప్రిన్సిపాల్ గాంధీ ఉన్నారు.

బాన్సువాడ రూరల్ : బాన్సువాడ మండలం బోర్లం మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలను ఎంపీడీవో బషీరుద్దీన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు వండి పెట్టిన అన్నం, కూరలను పరిశీలించారు. భోజనం రుచికరంగా లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతోపాటు వారి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రిన్సిపాల్ ధనలక్ష్మికి సూచించారు.

మాచారెడ్డి : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డీపీవో శ్రీనివాస్‌రావు అన్నారు. ఆరెపల్లి స్టేజీ వద్ద ఉన్న కేజీబీవీ వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహ పరిసరాలను పరిశీలించారు. ఆయన వెంట మాచారెడ్డి ఎంపీడీవో గోపీబాబు, ఎంపీవో నాగరాజు,సిబ్బంది ఉన్నారు.

రాజంపేట్ : రాజంపేటలోని కస్తూర్బ బాలికల వసతి గృహాన్ని ఎంఈవో పూర్ణచందర్, మండల ప్రత్యేకాధికారి అపర్ణ, ఎంపీడీవో రఘురాం తనిఖీ చేశారు.

బాన్సువాడటౌన్ : బాన్సువాడలోని ఎస్టీ బాలికల వసతి గృహాన్ని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్ తనిఖీ చేశారు. చదువు, వసతి గృహం పరిస్థితులను తెలుసుకొని విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు.

అయ్యప్ప స్వాములకు ప్లేట్ల వితరణ

భోజన ప్లేట్లు అందజేస్తున్న హన్మండ్లస్వామి

మద్నూర్, నవంబర్ 26 : మండలకేంద్రంలోని అయ్యప్ప మాలాధారులకు మంగళవారం గ్రామానికి చెందిన భక్తుడు గల్బే హన్మంత్ 100 ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. మండల సీనియర్ గురుస్వామి చౌలావార్ హన్మాండ్లుస్వామి చేతుల మీదుగా మాలాధారులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతను వారు సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు రాంపటేల్, రాములు, గురుస్వాములు రాజు, రఘు, లక్ష్మణ్, సంతోష్, నరేశ్, వెంకన్న, సుజీత్, యాదవ్ తదితరులు ఉన్నారు.

పోసానిపల్లిలో పడిపూజ

ఎల్లారెడ్డిరూరల్, నవంబర్ 26: మండలంలోని పోసానిపల్లి గ్రామంలో అయ్యప్పస్వామి పడిపూను గురుస్వామి హనుమంతప్ప, అయ్యప్ప ఆలయ పూజారి శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన ఈశ్వర్‌గౌడ్ గురుస్వామి చేసిన పడిపూజకు ఎల్లారెడ్డి, తాండూర్, గోపాల్‌పేట్, లింగంపేట్, మాసానిపల్లి, నిజాంసాగర్, మహ్మద్‌నగర్ గ్రామాలకు చెందిన అయ్యప్ప దీక్షాధారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శబరికి తరలిన మాలధారులు

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 26: మండల దీక్షను ముగించి దీక్షాధారులు శబరిమళకు తరలి వెళ్తున్నారు. ఎల్లారెడ్డి అయ్యప్పస్వామి ఆలయంలో హనుమంతప్ప గురుస్వామి చేతుల మీదుగా ఇరుముడి కట్టుకొని మాలాధారులు మంగళవారం తమ ప్రయాణాన్ని ప్రారంభించారు. ముందుగా దీక్షలు తీసుకున్న వారు మకరసంక్రాంతికి ముందే శబరికి వెళ్లడం ఆనవాయితీ ఉన్న తరుణంలో మాలాధారులు ఇరుముడితో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీనివాస్‌రావు, చంద్రం గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో వేగం పెంచాలి

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 26: డబుల్ బెడ్‌రూం ఇండ్ల వద్ద జరుగుతున్న పనులలో వేగం పెంచాలని ఆర్డీవో మన్నె ప్రభాకర్ సూచించారు. మంగళవారం ఆయన ఎల్లారెడ్డి శివారులోని సోమార్‌పేట్ బేస్‌లో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇండ్ల వద్ద జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. పనులను త్వరి తగతిన పూర్తిచేసి అందుబాటులోకి తేవాలన్నారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల వద్ద జరుగుతున్న మురికి కాలువల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఆయనతో పాటు తహసీల్దార్ అల్లం మహేందర్ తదతరులున్నారు.

అక్రమంగా మొరం తరలిస్తున్న వాహనాల స్వాధీనం

బిచ్కుంద, నవంబర్ 26 : మండల కేంద్రంలో మొరం దందా పగలు, రాత్రి అనే తేడా లేకుండా సాగుతున్నది. మంగళవారం మండలకేంద్రంలో.. గోపన్‌పల్లి శివారు నుంచి అక్రమంగా అనుమతులు లేకుండా మొరం తరలిస్తుండగా గ్రామస్తులు పట్టుకొని తహసీల్దార్ సురేశ్‌కు సమాచారం అందించారు. తహసీల్దార్ సిబ్బందిని పంపి పత్రాలను పరిశీలించగా ఎలాంటి అనుమతులూ లేకపోవడంతో అక్రమంగా మొరం తరలిస్తున్న మూడు టిప్పర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్
PLOT FOR SALE
★డివ్‌పల్లి టు ఆర్మూర్ వెళ్లే మెయిన్ రోడ్ నుండి 50 మీటర్ల దూరంలో మార్కెట్ దగ్గర 24x76 = 202 Sq.yads. మరియు 34x27 = 102 Sq.yds. ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 9396411685, 9493984827.
NT-326605
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

గాంధారి పాఠశాలలో మాక్ అసెంబ్లీ

గాంధారి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాక్ అసెంబ్లీ నిర్వహిస్తున్న విద్యార్థులు

గాంధారి, నవంబర్ 26: భారత రాజ్యంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అసెంబ్లీ స్పీకర్‌తో పాటు, ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రతిపక్ష ఎమ్మెల్యేలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ విక్టర్ వీక్షించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్‌గౌడ్, ఉపాధ్యాయులు రమేశ్, సాయిలు, చిరంజీవి, శ్రీనివాస్, విద్యార్థులు ఉన్నారు.

రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో ప్రభాకర్

నాగిరెడ్డిపేట, నవంబర్ 26: మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నూతన ఓటరు లిస్ట్‌పై ఆయా రాజకీయ పార్టీల నాయకులతో మండల ప్రత్యేక అధికారి రత్నం, ఎంపీడీవో ప్రభాకర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో నూతనంగా 410 ఓటర్లు నమోదైనట్లు చెప్పారు. గతంలో మండలంలో 25,196 మంది ఓటర్లు ఉండగా అదనంగా కొత్త ఓటర్లు నమోదు చేసుకున్నారన్నారు. కొత్త ఓటర్ల నమోదు వివరాలను గ్రామ పంచాయతీల్లో అందుబాటులో ఉంచనున్నట్లు చెప్పారు. తప్పుఒప్పులపై ఫిర్యాదు చేయవచ్చునన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్ధయ్య, సంతోష్‌గౌడ్, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఇమామ్, బీజేపీ మండల అధ్యక్షుడు సత్యబోయిన శ్రీకాంత్, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు దేవీసింగ్, ఏవో సాయికిరణ్, జూనియర్ అసిస్టెంట్ అరుణ్, ఏపీవో సాయిలు తదితరులు ఉన్నారు.